# అదృశ్యం

రచన:
శ్రీ డి. కృష్ణ

పల్లె వాతావరణం మెల్ల మెల్లగా నిద్రమత్తు దులుపుకొంటూవుంది. ఇంకా పూర్తిగా వెలుగురాలేదు. రైతులు ఆవుల్ని ఎద్దుల్ని పొలానికి తోలుకెళ్తున్నారు. గిట్టల చప్పుడు, లయానుబద్ధంగా మ్రోగేమువ్వలు సంతోషంతో వలిపాటపాటపాడే రైతేనిజంగా ఆ పంట సీమకు వైతాళికుడు.

మసకచీకటిలో కోడికూసింది. మునగమానిలో కాకులు అదేపనిగా గోలచేస్తున్నాయి. భారతీయ సంస్కృతికి గీటురాళ్ళలా యింటిముందు కలాపిజల్లి ముగ్గులు పెడుతున్నారు స్త్రీలు.

అప్పుడే పనులంతా తెమిలి నీళ్ళ కవడవ తీసుకొని మంచినీళ్ళ రేవుకిబయల్దేరింది లక్ష్మి. ఆవూళ్ళో లక్ష్మి అంటే ప్రత్యేకత. ముఖ్యంగా ఏ ఆడది చేయలేనిపనంతా పగలెల్ల కష్టపడటమె దానికి కారణంకావచ్చు. దానికి తగ్గట్టు చలాకి తనము వుత్సాహముతో పదారేళ్ల పడచుపిల్లకావడం మరోవిశేషం.

ఆవూరికి నీళ్ళుకావాలంటే రెండుఫర్లాంగులలోపు ఎక్కడాబావిలేదు. అసలు బావితవ్వినా పడేదిబండే. దాంతో మంచినీళ్ళరేవుకు ఎద్దడి ఆవూరువాళ్లకు సండడి అయిపోయింది.

మంచు తెరలుతెరలుగా వచ్చి చెట్లుగుట్లని కప్పేస్తూంది. వళ్లంతా చలికి కొంకర్లుపోతూంది. రాలిన మంచు బిందువులు గరికపోగుల్లో నడుస్తూవుంటే చల్లనిపారణి పూచినట్లయింది లక్ష్మికి. అది అలవాటే, అందరికంటే పెందలాదే ఎవరుస్పృశించని ఆ గడ్డిపోవులు తనకేదో సంతృప్తినిచ్చేవి. త్రోవప్రక్కనున్న మామిడి తోపులో నుండి కోయిల సరాగమాలికలతో పరవశించిపోయేది.

ఈదినం మరి చలిగావుంది అనుకుంటూ నడుముకు బిగించిన పైటకొంగు మెడచుట్టు కప్పుకొని చివరి అంచు మునిపంటితో పట్టుకొంది. దూరంగా ఎవరైనా నీళ్ళకొస్తున్నారేమో! నని చూసింది. కాని యింకా ఎవరు రావటంలేదు. అవును తను బయల్దేరే వేళకు ఈ వూళ్ళో మరెవరొస్తారు సగర్వంగా నవ్వుకొంది.

పచ్చగావల మీదనుండి మంచుబిందువులు ఒక్కొక్కటే టపటపరాలుతున్నాయి. తుమ్మచెట్టుకల్లిన సాలెగూడు మణులతో పేర్చినట్లుంది. లక్ష్మి యీవూహలతో యిసుకలోకి నడిచింది. ఆయేరు కావలే మంచి నీళ్లరేవు.

ఆ యేరుకి తనకి ఏదో తెలియని ఆప్యాయత. చిన్నప్పుడు ఈ యేటిలోనే యిసుకగూళ్ళుకట్టుకుంటు ఆసన్నటిప్రవాహపు తేటనీళ్ళతో అమ్మానాన్ననుకూడా మరిపించే మాతృస్థానము ఆయేరు. లక్ష్మికళ్లలో నీళ్ళు తిరిగాయి.

తనకు అమ్మానాన్న అనురాగము చూరగొనే అదృష్టంలేకపోయిన ఆ యేరు తనకు నిత్యనూత్నంగా ఏదో తెలియని అనుభూతుల్ని ఆత్మీయతనిస్తువుంది.

దూరంగా రాగిమానుమీదనుండి గుడ్లగూబ గట్టిగా అరిచింది. లక్ష్మి వులిక్కిపడింది.

పంటసీమనుండి నవనవోన్మేషంగా నెత్తావులు వీస్తున్నవి. ఆ చల్లటిగాలికి పమిటచెంగు రెపరెపలాడింది.

ఏరుదాటింది, చుట్టు యిసుకరేణు పొదల్లో ఎఱ్ఱటి పూలు కళకళలాడుతున్నాయి. ఆ పూల్లోనుండి అదో గమ్మత్తువాసన.

పొదలమధ్య సన్నటిమెలికలు తిరిగిన కాలువదోవ, తన పదుహేనేడ్ల అనుభవానికి గిరగీచినదోవ. లక్ష్మి ఆ ప్రకృతిని పరికిస్తు ఆలోచనలోపడింది. కాళ్లు అనుభవంతో ముందుకు సాగుతున్నాయి.

మరోసారి గుడ్లగూబ భయానకంగా అరిచింది, ఈసారి లక్ష్మిగుండె దడదడలాడింది. పైటగాలికి రెపరెపలాడింది. ఏదోభయంగా వెనక్కితిరిగి చూచింది. తనువచ్చినదోవ పాములా మెలికలు మెలికలుగా తిరిగి తలభాగంలాంటి వూరికొస కనిపించింది.

భారంగా పడుచుపిల్లగుండెల్లో నిట్టూర్పు, చిన్నగాలికి చెదిరిపోయిన ముంగురులు, మోముపైన నాట్యమాడుతున్నాయి. ఇంకోపది అడుగులేస్తే నీళ్లరేవు.

ఇసుకరేణు పొదలో పూవులు జలజల పడుచుపిల్ల గుండెల్లో గుండెలు దడదడ. పొదలోనుండి గడుసుడవ కరిగింది—ఎక్కడో ఆనపచెట్టుక్రింద పూరేడు అదేపనిగా గుక్కపడుతూంది, మామిడితోపులో తీయని కోకిలపాట.

తూర్పుకొండల్లో రంగురంగుల బాటలు. సాలెగుడు మంచుబిందువుల్లో రంగురంగుల యింద్ర ధనస్సులు లక్ష్మి హృదయం పరవశత్వం చెందింది.

పొదలో చిన్న సవ్వడి...ఏదో తన మోదభారంగా పట్టుకొంది. లక్ష్మి గుండెల్లో కేక. మరి మాట రాలేదు. నోటికి మరో చేయి అడ్డముంది. నీళ్ళ బిందె ఖంగుమని శబ్దంచేస్తూ భారంగా నిట్టూర్చింది. ఆ బాహువులు లక్ష్మిని అవలీలగా ఎత్తుకుపోతూంది. రావి మానిలో గుడ్లగూబ అరుపు. ఆ దృశ్యాన్ని చూస్తు బాల భానుడి కన్నెర్ర. అయినా మరలా దట్టంగా వ్యాపించిన పొంగ మంచు.

ఎదురు పొదలు బొంగురు గొంతులతో తమ ఆవేదన విప్పి చెప్తున్నాయి. కనుచూపు దూరంలో కపిల బండి కిర్రు కిర్రు మంటూంది. మరో చోటెక్కడో మాతృత్వం పొంగే ఆత్మీయతతో 'అంబా' యని దూడని పిలిచిన అరుపు.

ఆకాశంలో యింకా వెలుగుతున్న రెండు మూడు నక్షత్రాలను భద్రంగా దాచాలనే మేఘబాల తాపత్రయం. ఎర్రటి కుంకుమ పెదవులతో బాల భానుడు.

లక్ష్మి కళ్ళు తెరిచింది. చుట్టు కలయజూచింది. ఎదురుగా తన నీళ్ళరేవు దోవకాదు. నలిగిపోయిన శరీరం. శరీరంలో పొగలు గక్కే నిట్టూర్పులు. ఆ వాతావరణంలో ఒక్కసారిగా ముచ్చెమటలు పోశాయి. హృదయం పగిలేటట్టు ఏడ్చింది. తనకు మాతృత్వ స్థానమునిచ్చిన యేరే...తన్ను గుండె పగిలేటటు ఏడ్చింది. ఆ యిసుకల్లో రాక్షస పాదాలలాంటి అడుగులు గుర్తులు తన్ను చూచి వికటాట్టహాసం చేస్తున్నవి.

కొన్ని క్షణాలక్రితం పారవశ్యం చెందించిన ప్రకృతి యిప్పుడు తన్ను చూచి వెక్కిరిస్తూ వుంది. కొన్ని నిముషాలక్రితం ఆప్యాయంగా పలుకరించిన యీ యేరు తన్ను పతితగా చూచినట్టయింది.

తనలో ఏదో లోకంలో చలామణి అయ్యే ఓ అమూల్య వస్తువు కొన్ని క్షణాలక్రితము నిర్దాక్షిణ్యంగా గుంజుకొన్నారు బలవంతంగా...అయినా అమూల్య వస్తువు పోయింది. తనకు యిక ఎక్కడ విలువే లేదు. ఆలోచనలతో తూలిపోతూంది.


బారెడు ప్రొద్దెక్కింది. మంచు తెర క్రమక్రమంగా కరిగిపోతూంది...మిగిలింది మంచుకన్నె, రాల్చిన కన్నీటి బిందువులు. అదికూడా మరో క్షణంలో మాయమవుతాయి, తనుకూడ అంతే...

లక్ష్మిలో ఏదో చైతన్యం. వడివడిగా నీళ్లరేవు వైపు అడుగులు వేసింది. నిశ్చలంగా వుంది నీళ్ళరేవు. కానీ హృదయంలోనుండి పొగలు కక్కుతూవుంది. అవి బహుశా తన హృదయంలాంటి బడబాగ్ని లేమో!...

పొగమంచు, మంచు బిందువులు, నీళ్ళరేవు...అన్నీ కళ్ళముందు తిరిగాయి.

నిశ్చలమైన నీళ్ళరేవులో మిలుకొత్తున మొగ్గ లేసింది ఆ మొగ్గలో ఓ జీవికి ఆశ్రయం యిచ్చింది. వికసించింది. కాని... వాడిపోయింది.

నీళ్ళరేవు నిశ్చలంగా మారిపోయింది అయినా నిట్టూర్పులు పొగలమార్గం విడుస్తూనే వుంటుంది.




Manufacturing ¼ H.P. 20 H.P,—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P.3 Phase ½ HP. to 2 H.P.

*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1.
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St , Madras-1
Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai Agencies
24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddapah Dt:*—
M/S. V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)